షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక



సంపుటి : 1 సంచిక : 231 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 22 జూలై 2024 పేజీలు 8 : వెల 3/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 231 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 22 july 2024 PAGES : 8 PRICE : 3/-

# మంత్రి వర్గం విస్తరణకు గ్రీన్ సిగ్నల్ రానుందా?



- రెండు రోజుల పాటు సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు కూడా ఢిల్లీలోనే
- ఆశావహులు పదే పదే ఢిల్లీకి చక్కర్లు కొట్టడంతో అగ్రనేత రాహుల్ గాంధీ పరోక్షంగా హెచ్చరికలు
- తన ప్రమేయం లేకుండా తరచూ ఢిల్లీకి చక్కర్లు కొట్టే నేతలపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయినట్లు ప్రచారం
- కొత్త పీసీసీ అధ్యక్షుడు, అదేవిధంగా నామినేటెడ్ పోస్ట్‌లలో ఎలాంటి విమర్శలకు తావు లేకుండా హై కమాండ్‌తో ఆమోద ముద్ర వేయిస్తారా అన్నదానిపై ఉత్కంఠ
- త్వరలో రాహుల్ గాంధీతో సభ నిర్వహించాలని భావిస్తున్న నేపథ్యంలో ఆయనను ఆహ్వానించే అవకాశం
- రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేతలతో చర్చ
- ఇప్పటికే 35 మందికి నామినేటెడ్ పదవులు ఇచ్చిన సీఎం ఇంకో 15నుండి 20 మందికి ఇవ్వాలని భావిస్తున్న సీఎం

హైదరాబాద్

సీఎం రేవంత్ రెడ్డి ఇవాళ ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. రెండు రోజుల పాటు సీఎం రేవంత్ రెడ్డి సహా మంత్రులందరూ ఢిల్లీలోనే ఉండనున్నారు. నిన్న సాయంత్రం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఢిల్లీకి బయలుదేరి వెళ్లగా.. రెండు రోజులుగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హస్తినలోనే మకాం వేశారు. ఆదివారం సాయంత్రం డిప్యూటీ సీఎం భట్టితో కలిసి సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలతో సమావేశం కానున్నారు. ఎన్నికల సమయంలో రాహుల్ గాంధీ వరంగల్ రైతు డిక్లరేషన్‌లో ప్రకటించిన రెండు లక్షల ఋణమాఫీని సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారు. దీనికి సంబంధించిన అనేక విషయాలను వారికి వివరించనున్నారు. త్వరలో రాహుల్ గాంధీతో సభ నిర్వహించాలని భావిస్తున్న నేపథ్యంలో ఆయనను ఆహ్వానించే అవకాశముంది. అదేవిధంగా పీసీసి అధ్యక్ష పదవి చర్చ జరిగే అవకాశం కూడా కనిపిస్తోంది. ఇంకో వైపు నామినేటెడ్ పదవులుపై ప్రధానంగా చర్చించనున్నట్లు తెలుస్తుంది. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేతలతో చర్చించనున్నారు. ముఖ్యంగా రెండు రోజుల పర్యటనలో పార్టీకి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించే అవకాశం ఉంది. ఇప్పటికే 35 మందికి నామినేటెడ్ పదవులు ఇచ్చిన సీఎం ఇంకో 15నుండి 20 మందికి ఇవ్వాలని భావిస్తున్నారు. కష్టపడ్డ వారికి కాకుండా భజన చేసే నేతలకు పదవులు ఇచ్చారని విమర్శల నేపథ్యంలో వాటిపై చర్చించనున్నట్లు తెలుస్తుంది. మరోవైపు జూలై 23నుండి శాసన మండలి, అసెంబ్లీ సమావేశాలు - మిగతా3లో



## మోదీ సర్కార్‌పై జనాగ్రహం తప్పదు

- కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే విమర్శలు
- ప్రభుత్వం రైలు ప్రమాదాలను నివారించే దిశగా చర్యలు చేపట్టకుంటే ప్రజాగ్రహానికి గురికాక తప్పదు
- రైల్వే శాఖ బలహీనపడటంతోనే రైలు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి
- రైల్వేలు నీరుగారడంతోనే రైలు ప్రమాదాలు ఒకదాని వెంట ఒకటి జరుగుతున్నాయి
- రైల్వేలకు సకాలంలో నిధులు ఇవ్వడం లేదు

## మాజీ డీఎస్పీ నళిని కీలక వాఖ్యలు ??



**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో హైదరాబాదు జులై 21** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సడెన్ గా ఒక మాజీ పోలీస్ అధికారి డిఎస్పీ నళిని పేరు తెరపైకి వచ్చింది. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన ఆ ఉద్యోగిని బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మర్చిపోవడం తో పాటు.. ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆమె ఆచూకీ తెలుసుకుని సీఎంను కలువాలంటూ మాజీ డీఎస్పీ నళినికి కబురు పంపారు. నేరుగా సీఎం పిలవడంతో ఆమె రేవంత్ రెడ్డిని కలిశారు. నళిని కి పోలీస్ శాఖలో గతంలో ఆమె పనిచేసిన హెూదాకు తగ్గకుండా ఉద్యోగం ఇచ్చేందుకు ప్రతిపాదించగా నళిని తిరస్కరించారు. ప్రస్తుతం ఆమె అధ్యాత్మిక మార్గంలో ఉన్నానని ఉద్యోగం చేసేందుకు తాను సిద్ధంగా లేనని స్పష్టం చేశారు. పోలీస్ ఉద్యోగానికి అవసరమైన ఫిట్‌నెస్ తో తాను లేనని చెబుతూ ప్రభుత్వం సహాయం చేయాలనుకుంటే వేద విద్య ప్రచారం కోసం సహాయం చేయాలని అడిగారు. దీనికి సంబంధించి రెండు వినతి పత్రాలను సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. నళిని సీఎం రేవంత్ రెడ్డిని కలిసి దాదాపు 7 నెలలు అవుతున్నా ఆమె చేసిన వినతులు పై ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రాకపోవడంతో ఆమె మరోసారి ప్రభుత్వానికి లేఖ రాశారు. కొంచెం ఘాటైన పదాలను ఉపయోగిస్తూ ఆమె లేఖ రాయడం తీవ్ర చర్చనీయాంశమవుతోంది. చిన్నప్పుడు అడుక్కుంటూ ఎవరైనా ఇంటి ముందుకు వస్తే.. ఇంట్లో చల్లన్నం లేకపోతే పైకి వెల్లవయ్య అని మెల్లగా చెప్పేవాళ్లమని.. కనీసం అలాంటి మర్యాద అయినా తనకు ఇస్తారేమో చూడాలని పేర్కొన్నారు. తాను చాలా ఏళ్లుగా ఎవ్వరినీ కలవలేని.. ఉద్యమం చేసేటప్పుడే తనకు చాలా విషయాలు అర్థం అయ్యాయని చెప్పారు. ఒక నెలలో తన పిటిషన్ పై విచారణ పూర్తి చేస్తారని భావించానని ఏడు నెలలు పూర్తైనా ఎటువంటి స్పందన లేకపోవడంతో రిమైండ్ లెటర్ రాయాల్సి వచ్చిందని నళిని తెలిపారు. సచివాలయం చుట్టూ తిరిగేంత సమయం ఓపిక తన వద్ద లేవనే విషయాన్ని సియం రేవంత్ రెడ్డిని కలిసినప్పుడే చెప్పానని నళిని తెలిపారు.

## 214 చర్చి గగిలాపూర్ ప్రభుత్వ భూమి మాయ మౌతున్నా పట్టించుకోని అధికారులు

- కోట్ల రూపాయల ప్రభుత్వ భూమి మాయం
- వాటాలు పంచుకుంటున్న రెవిన్యూ అధికారులు
- ప్రభుత్వ భూమిని కోట్లలో అమ్ముకుంటున్న కబ్జా దారులు
- చర్యలు తీసుకున్నట్టు రెండు మూడు గోడలు కూల్చి ఫోటోలు
- నాలుగు రోజుల వ్యవధిలో మళ్ళీ రెచ్చిపోతున్న కబ్జాదారులు



**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి జులై 21** 214 చర్చి గగిలాపూర్ లో కోట్ల రూపాయల ప్రభుత్వ భూమి మాయం చేస్తున్న కబ్జాదారులు పట్టించుకోని రెవిన్యూ అధికారులు వాటాలు పంచుకుంటున్నట్టు రెవిన్యూ అధికారుల మీద అనుమానం ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోని వైనం ఒకవేళ తప్పని సరిగా చర్యలు తీసుకోవాలి అన్నపుడు నామ మాత్రంగా రెండు మూడు గోడలు కూలగొట్టి చర్యలు తీసుకున్నట్టు ఫోటోలు ప్రభుత్వ భూమిని స్వాహా చేస్తున్న నిమ్మకు నీరు ఎత్తినట్టు రెవిన్యూ అధికారుల వ్యవహారం ఎకరాలకు ఎకరాలు మాయం అవుతున్న పట్టించుకోకుండా అధికారులు వ్యావహారించడం శోచనీయం కలెక్టర్ దీని మీద మీరు కొంచం ద్రుష్టి సారించాలిసి ఉంది లేకపోతే ప్రభుత్వ భూమి అంటూ ఉండదు భూ కబ్జా దారుల పైన చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని కాపాడండి. అధికారులు ఇప్పటికైనా కళ్ళు తెరిచి 214 చర్చి గగిలాపూర్ లోని ప్రభుత్వ భూమిని కాపాడండి,భూకబ్జారాలపైన కేసులు పెట్టకుండా వాళ్లకి సహకరిస్తున్నారా, అధికారులు ఎవరైనా భూకబ్జాదారులకి సహకరిస్తే వారిపైన కూడా చర్యలు చేపట్టాలి.

## మోదీ మాట్లాడేటప్పుడు సభలో అడ్డుపడకండి



- అఖిలపక్షంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్
- సభ్యులంతా ప్రజాసామ్య పరిపుష్టతకు కృషి చేయాలి
- సభా కార్యక్రమాల్లో జోక్యం చేసుకోవడం కానీ, అంతరాయం కలిగించడం కానీ చేయరాదు
- వర్షాకాల సమావేశాలు సజావుగా సాగేందుకు మంచి సూచనలు చేసిన అన్ని పార్టీలు ఫ్లోర్ లీడర్లకు కృతజ్ఞతలు
- సభలను సజావుగా నడిపే బాధ్యత ఇటు ప్రభుత్వంతో పాటు అటు విపక్షాలకు కూడా ఉంటుంది


# నన్ను చంపుతామని బెదిరిస్తున్నారు

**హైదరాబాద్ :** ఎప్పుడూ వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ తరచుగా వార్తలలో ఉంటారు అసదుద్దీన్ ఒవైసీ. ఈ సారి మరో సంచలన వ్యాఖ్యలు చేశారు ఎంఐఎం అధినేత.ఎవరో అజ్ఞాత వ్యక్తులు తనని చంపుతామని ఫోన్ కాల్స్ చేస్తున్నారని, బెదిరిం పుల మెసేజ్ లు పెడుతున్నారని అంటున్నారు. గతంలోనూ ఒవైసీ చాల సందర్భాలతో తనపై హత్యా ప్రయత్నాలు జరగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేయడం గమనార్హం.బీజేపీ దేశవ్యాప్తంగా ముస్లింల మనోభావాలు దెబ్బతీస్తోందని ఆరోపిస్తున్నారు. అసోంలో సీఎం హిమంత బిశ్వ శర్మ బీజేపీకి తొత్తులా వ్యవహరిస్తున్నారని..తరతరాలుగా వస్తున్న ముస్లిం వివాహ చట్టం రద్దు చేయడమేమిటని ప్రశ్నించారు. పైగా అసోంలో ముస్లిం జనాభా పెరిగిందంటూ కీలక వ్యాఖ్యలు చేస్తున్నారని వాస్తవాలు కప్పిపుచ్చి ఎక్కవ చెబుతున్నారన్నారు. కేవలం 34 శాతమే ఉన్న ముస్లిం జనాభాను 40 శాతం కింద చూపిస్తున్నారని అన్నారు. కేంద్రం తెచ్చిన యూనిఫాం సివిల్ కోడ్ కుట్రపూరితమని..మోదీ ప్రభుత్వానికి ముస్లింలపై ఉన్న



వ్యతిరేకత చూపిస్తోందని కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో తాను ఎన్నికల ప్రచారానికి యూపీ వెళ్లినప్పుడు తనపై దుండగులు తొపాకులతో కాల్పులు జరిపారని అన్నారు. ఆ కేసులో ఇంతవరకూ ఎలాంటి పురోగతి లేదని..యూపీ ప్రభుత్వం ఆ సంఘటనను చాలా తేలికగా తీసుకుందని ఆరోపించారు. మోదీ ప్రభుత్వం వచ్చాక ముస్లింల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని అన్నారుకనీసం ముస్లిం పెద్దల సలహాలు, సూచనలు తీసుకోకుండా ఏక పక్షంగా చట్టాలను రద్దు చేయడం భావ్యం కాదని అన్నారు.తాను కేవలం ముస్లింల పక్షానే కాదు దేశ వ్యాప్తంగా బలహీన వర్గాలు, దళితుల పక్షాన మాట్లాటుతున్నానని అంటున్నారు. బీజేపీ ప్రభుత్వం ఉన్న రాష్ట్రాలలో ముస్లింలను బలవంతంగా అణగదొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు అసదుద్దీన్. దేశంలో మైనారిటీలను చిన్నచూపు చూస్తున్న ఏ ప్రభుత్వం కూడా మనుగడ సాధించలేదని అన్నారు. తాను ముస్లింల గొంతుకై వారి తరపున ప్రశ్నిస్తున్నందుకే బెదిరింపులు వస్తున్నాయని..దీని వెనుక ఎవరు ఉన్నారో, ఏ శక్తులు ఉన్నాయో త్వరలోనే తెలుస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా ప్రతి ఎన్నికలలో ఎంఐఎం పార్టీ ఎదుగుతోందని..పార్లమెంట్ లో స్థానాలు పెంచుకుంటున్నామని అన్నారు. తమ ఎదుగుదల చూసి ఓర్వలేక కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న బీజేపీకి వచ్చే ఎన్నికలలో ఓటమి తప్పదని అన్నారు. కొన్ని హిందూ టెర్రరిస్ట్ సంస్థలే తనను బెదిరిస్తున్నాయని త్వరలోనే వాళ్ల గుట్టు బయటపడుతుందని అసదుద్దీన్ అన్నారు

## కేరళలో నిఫా కలకలం.. వైరస్ సోకిన బాలుడి మృతి




**తిరువనంతపురం:** నిఫా వైరస్ సోకి చికిత్స పొందుతున్న మలప్పురానికి చెందిన 14 ఏళ్ల బాలుడు ఆదివారం మృతి చెందినట్లు కేరళ ఆరోగ్య మంత్రి వీణా జార్జ్ తెలిపారు.బాలుడు ఉదయం 10:50కు తీవ్రమైన గుండెపోటుకు గురయ్యాడు. అతని ప్రాణాలు రక్షించేందుకు వైద్యులు శాయశక్తులా ప్రయత్నించారని, దురదృష్టవశాత్తు ఉదయం 11:30కు బాలుడు మరణించినట్లు తెలిపారు. మళప్పురం జిల్లాలో 14 ఏళ్ల బాలుడికి నిఫా వైరస్ సోకినట్లు వీణా జార్జ్ శనివారమే చెప్పారు. పుణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ ఈ విషయాన్ని నిర్ధారించినట్లు వివరించారు. బాధితుడిని కోజికోడ్‌లోని ప్రభుత్వ వైద్య కళాశాలకు తరలించనున్నట్లు, అతడికి ఎవరెవరు దగ్గరగా వచ్చారన్నది ఆరా తీస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంతలోనే బాలుడు మృతిచెందడంతో అతని కుటుంబంలో తీరని విషాదం నిండింది. ఆదివారం ఉదయం బాలుడికి మూత్రం ఆగిపోయిందని.. కాసేపటికి గుండెపోటు వచ్చినట్లు మంత్రి వెల్లడించారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా బాలుడి అంత్యక్రియలు నిర్వహిస్తామని చెప్పారు. దీనిపై బాలుడి తల్లిదండ్రులు, ఇతర కుటుంబ సభ్యులతో జిల్లా కలెక్టర్ మాట్లాడి నిర్ణయం తీసుకుంటారన్నారు.

**జాగ్రత్తలు తప్పనిసరి..**

మలప్పురం జిల్లాలో నిఫా వ్యాప్తికి పాండిక్కాడ్ కేంద్రంగా ఉంది. ప్రజలు, సమీప ఆసుపత్రులు బహిరంగ ప్రదేశాల్లో మాస్కులు ధరించాలని, ఆసుపత్రుల్లో రోగుల వద్దకు వెళ్లొద్దని ఇప్పటికే ముందు జాగ్రత్త చర్యలు చేపట్టామని వీణా జార్జ్ పేర్కొన్నారు. పుణె ఎన్ఐవీలో నిల్వ చేసిన ఆస్ట్రేలియా నుంచి తీసుకొచ్చిన మోనోక్లోనల్ యాంటీబాడీ ఆదివారం రాష్ట్రానికి వస్తుందని మంత్రి ప్రకటించారు. ఆరోగ్య శాఖ మంజేరి మెడికల్ కాలేజీలో 30 ఐసోలేషన్ గదులు, ఆరు పడకల ఐసీయూను ఏర్పాటు చేసి కరోనా సోకిన బాలుడితో కాంటాక్ట్ అయిన ప్రతి ఒక్కరినీ ఐసోలేట్ చేసినట్లు చెప్పారు.

## మోదీ మాట్లాడేటప్పుడు సభలో అడ్డుపడకండి

**న్యూఢిల్లీ:** పార్లమెంటు ఉభయసభల్లో సభ్యులు మాట్లాడేటప్పుడు ఇతర సభ్యులు అడ్డుపడరాదని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కోరారు. బడ్జెట్ సమావేశాలు ప్రారంభానికి ముందు ఆదివారంనాడు ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో ఆయన ఈ అప్పీల్ చేశారు. ఇటీవల రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి సమాధానం చెప్పేందుకు ప్రధానమంత్రి మోదీ మాట్లాడుతుండగా ఉభయ సభల్లో సభ్యులు అడ్డుతగలడాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ రాజ్‌నాథ్ ఈ విజ్ఞప్తి చేశారు. ఇదెంత మాత్రం పార్లమెంటరీ సంప్రదాయం కాదన్నారు. అఖిలపక్ష సమావేశానంతరం పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఈ విషయం మీడియాకు తెలిపారు.



సభ్యులంతా ప్రజాసామ్య పరిపుష్టతకు కృషి చేయాలని, సభా కార్యక్రమాల్లో జోక్యం చేసుకోవడం కానీ, అంతరాయం కలిగించడం కానీ చేయరాదని అఖిలపక్ష సమావేశంలో రాజ్‌నాథ్ విజ్ఞప్తి చేసినట్టు రిజిజు తెలిపారు. వర్షాకాల సమావేశాలు సజావుగా సాగేందుకు మంచి సూచనలు చేసిన అన్ని పార్టీలు ఫ్లోర్ లీడర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సభలను సజావుగా నడిపే బాధ్యత ఇటు ప్రభుత్వంతో పాటు అటు విపక్షాలకు కూడా ఉంటుందన్నారు.

**స్పెషల్ కేటగిరి స్టేటస్‌కు డిమాండ్లు..**

కాగా, బీహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ప్రత్యేక కేటగిరీ స్టేటస్ ఇవ్వాలని అఖిలపక్ష సమావేశంలో జేడీయూ, వైఎస్ఆర్‌సీపీ కోరినట్టు కాంగ్రెస్ నేత జైరామ్ రమేష్ మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. ఒడిశాకు ప్రత్యేక కేటగిరి స్టాటస్ ఇవ్వాలని డిమాండ్ చేసినట్టు బీజేడీ నేత సస్మిత పాత్ర తెలిపారు. ఈనెల 22 నుంచి ఆగస్టు 12 వరకూ పార్లమెంటు వర్షాకాల బడ్జెట్ సమావేశాలు జరుగనుండగా, 23వ తేదీ సోమవారంనాడు 2024-25 సంవత్సరానికి పూర్తి స్థాయి కేంద్ర బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా

# మోదీ సర్కార్ కూలడం ఖాయం

## టీఎంసీ ర్యాలీలో అఖిలేష్ సంచలన వ్యాఖ్యలు

కోల్‌కతాలో ఆదివారం జరిగిన టీఎంసీ ర్యాలీలో ఎస్పీ చీఫ్ అఖిలేష్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారం చెలాయించేది కొద్దిరోజులు మాత్రమేనని, ఈ ప్రభుత్వం నడిచేది కాదు ఇంటికి పోయే సర్కార్ అని అఖిలేష్ పేర్కొన్నారు. బెంగాల్ ప్రజలు బీజేపీతో పోరాడి ఆ పార్టీని వెనక్కినెట్టారని, యూపీలోనూ ఇదే జరిగిందని వ్యాఖ్యానించారు. ఢిల్లీలో కొలువుతీరిన కాషాయ పాలకులు అధికారంలో ఉండేది కొద్దిరోజులేనని, ఈ సర్కార్ నడిచేది కాదని, ఇది పడిపోయే ప్రభుత్వమేనని అఖిలేష్ స్పష్టం చేశారు.




కాగా, ఎన్నికైన ఎంపీల్లో 38 శాతం మంది మహిళలున్న ఏకైక పార్టీ తృణమూల్ కాంగ్రెస్ పార్టీయేనని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ అన్నారు. రాజకీయా ల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఎన్నికలకు ముందు చాలామంది చెప్పినా ఆ దిశగా వారెవరూ అడుగులు వేయలేదని అన్నారు. 38 శాతం మహిళా ప్రాతినిధ్యం ఉండేలా చర్యలు చేపట్టినది కేవలం తమ పార్టీ మాత్రమేనని మమతా బెనర్జీ చెప్పుకొచ్చారు. టీఎంసీ ర్యాలీని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ బీజేపీ లక్ష్యంగా విమర్శలు గుప్పించారు.లోక్‌సభ ఎన్నికల్లో యూపీలో అఖిలేష్ సాధించిన ఫలితాలకు తాను ఆయనకు ధన్యవాదాలు చెబుతున్నానని అన్నారు. యూపీలో మీరు ఇచ్చిన షాక్‌కు కాషాయ పాలకులు రాజీనామా చేయాల్సి ఉందని, కానీ వారు నిస్సిగ్గుగా పదవుల్లో కొనసాగుతున్నారని దుయ్యబట్టారు.కేంద్ర ఏజెన్సీలతో సహా వీలైనంతగా అన్ని ప్రయత్నాలు చేసినా ఎన్నికల్లో బీజేపీకి ఆశించిన ఫలితాలు రాలేదని అన్నారు. ఉత్తర బెంగాల్‌లో తాము మెరుగైన ఫలితాలు రాబట్టలేకపోయామని, రానున్న రోజుల్లో అక్కడ కూడా విజయం సాధిస్తామని దీదీ ధీమా వ్యక్తం చేశారు.

# బీజేపీతోపాటు ఎల్జీపై మళ్లీ మండిపడ్డ ఆప్

**న్యూఢిల్లీ** , ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఆరోగ్యం విషయంలో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) తీవ్ర ఆందోళనలో ఉంది. ఆ క్రమంలో బీజేపీతోపాటు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సెనాపై ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ మరోసారి నిప్పులు చెరిగారు. ఆదివారం న్యూఢిల్లీలో ఆయన విలేకర్ల సమావేశం లో మాట్లాడారు. తీహాడ్ జైలు వేదికగా ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌ను అంతమొందించేందుకు కుట్ర జరుగుతుందని ఆరోపించారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్ వైద్య పరీక్షల నివేదికను ఆయన ఉటంకించారు. తీహాడ్ జైల్లో అరవింద్ కేజ్రీవాల్‌కు ఎప్పుడేదైనా జరగవచ్చనని ఎంపీ సంజయ్ సింగ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆయనకు ఎప్పుడు ఏమైనా జరగవచ్చునని కేజ్రీవాల్‌కు నిర్వహించిన వైద్య పరీక్షల నివేదికే స్పష్టం చేస్తుందన్నారు. ఒక విధంగా కేజ్రీవాల్ జీవితంతో బీజేపీ, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సెనా ఆటలాడుకుంటున్నారని మండిపడ్డారు. కేజ్రీవాల్ తన ఆరోగ్యాన్ని ఉద్దేశ్యపూర్వకంగా చెడగొట్టుకుంటున్నారంటూ ఎల్జీ వికె సక్సెనా పేర్కొనడంపై ఎంపీ సంజయ్ సింగ్ స్పందించారు. జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా తీహార్ జైలులోనున్న కేజ్రీవాల్‌కు వైద్యులు సూచించిన ఆహారం, మందులు వినియోగించకపోవడం పట్ల ఎల్జీ సక్సేనా ఆందోళన చెందుతున్నారు. అందులోభాగంగా ఈ అంశంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఎల్‌జీ కార్యాలయం శుక్రవారం



లేఖ రాసిందని.. దీనికి గల కారణాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారన్నారు. మరోవైపు జైల్లో కేజ్రీవాల్ ఆరోగ్యం క్షీణించడమే కాదు.. ఆయన చాలా బరువు తగ్గారని గుర్తు చేశారు. ఇక కేజ్రీవాల్‌కు షుగర్ వ్యాధి ఉందన్నారు. ఆ క్రమంలో ఆయన శరీరంలో ఇన్సులిన్ స్థాయిలు సైతం భారీగా తగ్గాయని చెప్పారు. దీంతో ఆయన ఏ క్షణమైనా కోమాలోకి వెళ్లే అవకాశాలు ఉండమే కాకుండా.. ఆయన మరణానికి చేరువయ్యే అవకాశం ఉందని సంజయ్ సింగ్ ఆందోళన వ్యక్తం చేశారు.

## గురుపౌర్ణమి సందర్బంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే డిప్యూటీ మేయర్ ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కార్పొరేటర్





**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి జులై 21** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతి నగర్ సీనియర్ సిటిజెన్ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు నిజాంపేట్ శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు గురు పౌర్ణిమ సందర్భంగా సాయిబాబా దేవాలయం నందు పూజా కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద స్థానిక డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ కార్పొరేటర్ మాధవి ల తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బాలాజీ నాయక్ బొర్రా దేవి గాజుల సుజాత సీనియర్ నాయకులు కోలన్ సునీల్ రెడ్డి నాయకులు సాంబశివా రెడ్డి నిజాంపేట్ శ్రీ శిరిడి సాయిబాబా మందిరం ఆలయ కమిటీ వ్యవస్థాపకులు శ్రీ ఏనుగుల సురేందర్ రెడ్డి కమిటీ సభ్యులు ఏనుగుల రాజశేఖర్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సీనియర్ సిటిజన్స్ జగన్ మోహన్ వారి బృందం భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల బారి నుంచి కాపాడాలని పిఎస్‌లో చిన్నారుల ఫిర్యాదు

కొంపల్లి కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్.

రేవంత్ అంకుల్... వివేక్ అంకుల్ మా ప్రాణాలు కాపాడాలంటూ ప్లకార్డులతో నిరసన






**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి జులై 21** అంకుల్.... అంకుల్... మమ్మల్ని వీధి కుక్కలు కరుస్తున్నాయి మా ప్రాణాలకు రక్షణ కల్పించాలని కొంపల్లి మున్సిపల్ కమిషనర్ అంకుల్ పట్టించుకోవడంలేదని ఎం ఎం సి ఎల్ నార్త్ కాలనీకి చెందిన చిన్నారులు వారి తల్లిదండ్రులతో కలిసి వచ్చి పేట్ బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు రేవంత్ అంకుల్, వివేక్ అంకుల్ మాకు రక్షణ కల్పించరా..? వీధి కుక్కల బారిన పడి మా ప్రాణాలు పోవాల్సిందేనా అని సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ను ఉద్దేశించి ప్లకార్డులు పట్టుకొని పిఎస్ ముందు నిరసన గళాన్ని వినిపించారు. తమ కాలనీలో గత రెండున్నర సంవత్సరాల నుంచి సుమారు 75 మందిని వీధి కుక్కలు కరిచాయని, ఇదే విషయంపై అప్పటినుంచి సంబంధిత అధికారులు మున్సిపల్ కమిషనర్ కమిషనర్ కి ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని కొంపల్లి కమిషనర్ పై తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మున్సిపల్ కమిషనర్ కు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతోనే పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించాల్సి వచ్చిందని పిల్లల తల్లిదండ్రులు తెలిపారు.

## మోదీ సర్కార్‌పై జనాగ్రహం తప్పదు

ఇటీవల వరుసగా చోటుచేసుకుంటున్న రైలు ప్రమాదాలపై బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం లక్ష్యంగా కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం రైలు ప్రమాదాలను నివారించే దిశగా చర్యలు చేపట్టకుంటే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు. రైల్వే శాఖలో ఎన్నో ఖాళీలున్నాయని, కీలక సాంకేతిక విభాగంలో ఖాళీలను భర్తీ చేయకుంటే రైల్వేలు సహజంగానే నిర్వీర్యమవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. రైల్వే శాఖ బలహీనపడటంతోనే రైలు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. రైల్వేలు నీరుగారడంతోనే రైలు ప్రమాదాలు ఒకదాని వెంట ఒకటి జరుగుతున్నాయని పేర్కొన్నారు. రైల్వేలకు సకాలంలో నిధులు ఇవ్వడం లేదని దుయ్యబట్టారు. వందలాది ప్రాణాలు రైల్వే ప్రమాదంలో గాలిలో కలిసిపోతున్నాయని, దీని గురించి ప్రభుత్వం ఆలోచించకుంటే ప్రజలే ప్రభుత్వానికి గుణపాఠం చెబుతారని ఖర్గే హెచ్చరించారు. ఇక ఇటీవల యూపీలోని గోండా వద్ద చండీఘఢ్-దిబ్రూఘఢ్ ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పిన ఘటనలో ముగ్గురు మరణించగా, 30 మందికి గాయాలయ్యాయి. ఇక ఆదివారం మధుర ట్రాక్‌పై ఓ గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. ఇతరులతో చర్చించకుండా బీజేపీ ప్రభుత్వం ఏకపక్షంగా బడ్జెట్ రూపొందిస్తోందని ఖర్గే ఆరోపించారు. బీజేపీ తమ ఆలోచనల గురించి ఎవరితో పంచుకోకుండా ఇష్టానుసారం వ్యవహరిస్తోందని, బడ్జెట్ విషయంలో రాష్ట్రాల సూచనలను పట్టించుకోవడం లేదని విమర్శించారు.

# ఆ విషయంలో నెహ్రూ తర్వాత మోడీనే

-మొదటిపేజీ తరువాయి

ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ జిల్లా కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా మూడోసారి అధికారంలోకి వచ్చి ప్రధాని మోడీ చరిత్ర సృష్టించారని కేంద్ర మంత్రి చెప్పారు. చరిత్రలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్‌ని కాంగ్రెస్ పార్టీ అనేకసార్లు అవమానించిందని, ఆయణ్ని ఎన్నికల్లో ఓడించాలని కుట్రలు చేసినట్లు ఆయన చెప్పుకొచ్చారు. అధికారం, ఎన్నికలతో సంబంధం లేకుండా సంస్థాగతంగా ముందుకెళ్లే పార్టీ బీజేపీ మాత్రమే అని అన్నారు. దేశంలో సిద్ధాంతపరంగా, కార్యకర్తల ఆధారంగా, ప్రజాస్వామ్యయుతంగా నడుచుకునే పార్టీ బీజేపీనే అని కార్యకర్తలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.



**ఆర్టికల్ 370రద్దు బీజేపీ ఘనతే..**

పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచి జవహర్ లాల్ నెహ్రూ తర్వాత వరుసగా మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి నరేంద్ర మోడీ ఘనత సాధించారంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. జమ్మూకశ్మీర్‌లో దేశ వ్యతిరేక శక్తులను పెంచి పోషించేందుకు వీలుగా ఉన్న ఆర్టికల్ 370ని రద్దు చేసి బడుగు, బలహీన వర్గాలు, మహిళలకు హక్కులు కల్పించిన ఘనత ప్రధాని మోడీకే దక్కుతుందన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 100సీట్లు కూడా సాధించలేదు కానీ రాహుల్ గాంధీ మాత్రం తానే ప్రధానమంత్రి అయిపోయినట్లు ఊహల్లో తేలిపోయారని ఎద్దేవా చేశారు. దేశ చరిత్రలో ఎన్నికల్లో ఓడిపోయి సంబరాలు చేసుకున్న పార్టీని మ్మొదటిసారి చూశానని కాంగ్రెస్‌ను ఉద్దేశించి ఆయన అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎలక్షన్ ప్రచారం చేసుకోవచ్చని కానీ దేశ వ్యతిరేక శక్తులు, తీవ్రవాద శక్తులు చాప కింద నీరులా వ్యాపించి బీజేపీకి వ్యతిరేకంగా అనేక కుతంత్రాలు చేశాయన్నారు. ఓడిపోయిన తర్వాత అసహనంతో పార్లమెంట్ సమావేశాల్లో రాష్ట్రపతి ప్రసంగంపై ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అబద్ధాలు, తప్పుడు ఆరోపణలతో విషం చిమ్మారని ధ్వజమెత్తారు.

**ఉగ్రవాదం అణచివేసిన ఘనత మోడీదే..**

దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఉగ్రవాదం, కుటుంబ పాలన, అవినీతి బాగా పెరిగిపోయినట్లు దేశ ప్రజలు గ్రహించారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. అందుకే మూడుసార్లు ఎన్డీయేకి పట్టం కట్టారన్నారు. దేశంలో ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో సహా అణచివేసిన ఘనత మోడీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్‌లో బాంబుపేలుళ్లతో ప్రజలు వణికిపోయారు. బొగ్గు కుంభకోణం, కామన్ వెల్త్ కుంభకోణం, 2జీ స్పెక్ట్రమ్ కుంభకోణం వంటి అనేక కుంభకోణాలతో సుమారు రూ.12లక్షల కోట్ల అవినీతికి పాల్పడిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని ఆయన ఆరోపించారు. మోడీ ప్రభుత్వంలో దేశంలో అభివృద్ధి పరంగా అనేక మార్పులు వచ్చాయని, రానున్న పార్లమెంట్ సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపం మరోసారి బయటపడుతుందని కేంద్ర మంత్రి వెల్లడించారు. లోక్ సభ జరగకుండా అడ్డుపడటం, రాజ్యాంగం గురించి అబద్ధాలు ప్రచారం చేయడమే లక్ష్యంగా ఆ పార్టీ వ్యవహరించేందుకు సిద్ధమైందని ఆయన చెప్పారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.

# భాగ్యనగరానికి భారీ వర్ష సూచన.. ఆరెంజ్ అలర్ట్

**హైదరాబాద్:** మరో రెండు రోజులపాటు భాగ్యనగరంలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని.. సిటీకి ఆరెంజ్ అలర్ట్ కొనసాగుతుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. కాగా మూడు రోజులుగా నగరాన్ని ముసురు వీడడంలేదు. జంట జలాశయాలు జలకళ సంతరించుకున్నాయి. హుస్సేన్ సాగర్ అయితే నిండు కుండలా తలపిస్తోంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు హుస్సేన్ సాగర్‌కు వరద నీరు పోటెత్తుతోంది. బంజారా, పికెట్, కూకట్ పల్లి నాళాల నుంచి హుస్సేన్ సాగర్‌లోకి వరద నీరు వస్తోంది. హుస్సేన్ సాగర్‌కు ఇన్ ఫ్లో 1517 క్యూసెక్కుల వరద నీరు ఉండగా.. ఫుల్ ట్యాంక్ లెవెల్‌కు చేరువలో నీటి మట్టం ఉంది. హుస్సేన్ సాగర్ ప్రస్తుత నీటి మట్టం 513.23 మీటర్లు.. ఫుల్ ట్యాంక్ లెవెల్ 513.41 మీటర్లు ఉంది. దీంతో అధికారులు. తూముల ద్వారా హుస్సేన్ సాగర్ నుంచి నీటిని మూసిలోకి విడుదల చేస్తున్నారు. హుస్సేన్ సాగర్ ఔట్ ఫ్లో 998 క్యూసెక్కుల నీటిని మూసిలోకి విడుదల చేస్తున్నారు. కాగా శుక్రవారం రాత్రి మొదలై శనివారం అంతా కురుస్తూనే ఉంది..! కొన్నిచోట్ల జల్లులుగా.. ఇంకొన్నిచోట్ల భారీ వర్షంగా..! దీంతో రాష్ట్రం తడిసి ముద్దయింది..! జన జీవనం స్తంభించింది..! ఎటుచూసినా చెరువులు, వాగులు జల కళ సంతరించుకున్నాయి. చాలాచోట్ల భూగర్భ జల మట్టం పెరిగింది. వర్షాలు మెట్టపంటలకు ఊపిరి పోశాయి. వరి నాట్లు ఊపందుకోనుండగా పత్తి సాగుకు మేలు చేస్తుందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాను వర్షం వీడడం లేదు. చర్ల మండలంలో అత్యధికంగా 15 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. దుమ్ముగూడెంలో 9, మణుగూరు, జూలూరుపాడు, వేంసూరు, కామేపల్లిలో 7, సింగరేణి, పినపాకలో 6 సెంటీమీటర్లకు పైగా వర్షం కురిసింది. ఖమ్మం జిల్లాలో సగటున 4.9, భద్రాద్రి కొత్తగూడెంలో 4.5 సెంటీమీటర్ల వాన పడింది. ఖమ్మం జిల్లాలో అన్ని మండలాల్లోనూ 3 సెంటీమీటర్లపైన వర్షం కురవడం విశేషం. హైదరాబాద్ మహా నగరంలో శనివారమంతా ఒకటే వాన. గొడుగులు లేకుండా ప్రజలు బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. షేక్ పేట, యూసుఫ్‌గూడలో 3 సెం.మీ. వర్షం కురిసింది. హుస్సేన్ సాగర్ పూర్తి నీటి మట్టం 513.41 అడుగులు కాగా, 513.23 అడుగులకు చేరింది. వరంగల్ జిల్లాలో చాలా మండలాల్లో 2 సెం.మీ.పైనే వర్షం పడింది. ఉమ్మడి మెదక్, రంగారెడ్డి జిల్లాల్లో శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు చినుకులు పడ్డాయి. చాలాచోట్ల రెండు సెం.మీ.కు పైన వర్షం కురిసింది. పాలమూరు జిల్లాలో శుక్రవారం మధ్యాహ్నం మొదలైన వాన శనివారం కూడా ఆగలేదు. కోస్గిలో 5.86, వనపర్తిలో 49.5 సెంటీమీటర్ల వర్షం కురిసింది. ఉమ్మడి నల్లగొండ నిజామాబాద్, ఆదిలాబాద్‌లో విరామం లేకుండా వానపడింది.



**రాష్ట్రంలో నేడూ భారీ వర్షాలు**

రాష్ట్రంలో ఆదివారం కూడా భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. మహబూబ్‌నగర్, నారాయణపేట, వికారాబాద్, సంగారెడ్డి, నిర్మల్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాలో భారీ వర్షాలకు అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రవ్యాప్తంగా సగటున 1.7 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు తెలిపింది. ఇంకా 50 మండలాల్లో 20–59 శాతం లోటు వర్షపాతం నెలకొందని పేర్కొంది.

**సీఎస్ ఆదేశాలు ఇవే...**

మరోవైపు తెలంగాణ వ్యాప్తంగా వర్షం కుమ్మేస్తోంది. జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. జూలై 20, 21 తేదీలలో 11 జిల్లాలకు ఆరంజ్ అలర్ట్ ప్రకటించిన నేపథ్యం లో జిల్లా కలెక్టర్లతో సీఎస్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉత్తర తెలంగాణాలోని 11 జిల్లాలలో ఈనెల 20 , 21 తేదీలలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిందని తెలిపారు. పెద్దపల్లి, కరీంనగర్, ములుగు, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, హన్మకొండ, జగిత్యాల, ఖమ్మం,కొత్తగూడెం, నిర్మల్ జిల్లాల్లో ఈరోజు, రేపు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీచేసిన విషయాన్ని సీఎస్.. కలెక్టర్లకు గుర్తుచేశారు. ఈ 11 జిల్లాల కలెక్టరేట్లలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని, పోలీస్ తదితర శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలన్నారు. ఏ విధమైన సహాయం కావాలన్న రాష్ట్ర రాజధానికి ఏ సమయంలోనైనా సంప్రదించవచ్చుని సీఎస్ శాంతికుమారి వెల్లడించారు.

## మంత్రి వర్గం విస్తరణకు గ్రీన్ సిగ్నల్ రానుందా?



-మొదటిపేజీ తరువాయి

జరగనున్నాయి. ఈ అంశం కూడా తెరపైకి రానున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే.. పార్టీలో జరుగుతున్న అంతర్గత కుమ్ములాటలు అధిష్ఠానానికి తలనొప్పిగా మారింది. ఎవరికి వారే అన్నట్లుగా పార్టీలో వ్యవహరిస్తున్న తీరు, మరొక వైపు చేరికల విషయంలో తమ ప్రమేయం లేకుండా చేర్చుకుంటున్నారన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. ఇంకో వైపు తమకు పదవులు కావాలని పీసీసీ అధ్యక్షుడి ప్రమేయం లేకుండానే అగ్రనేతలను ప్రసన్నం చేసుకోవడంపై కూడా చర్చించనున్నట్లు సమాచారం.

ఆశావహులు పదే పదే ఢిల్లీకి చక్కర్లు కొట్టడంతో అగ్రనేత రాహుల్ గాంధీ పరోక్షంగా హెచ్చరికలు కూడా చేశారని తెలుస్తోంది. తన ప్రమేయం లేకుండా తరచూ ఢిల్లీకి చక్కర్లు కొట్టే నేతలపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయినట్లు ప్రచారం జరుగుతోంది. వారికి రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చినట్లు కూడా గాంధీభవన్‌లో చర్చ జరుగుతోంది. ఇలాంటివాటిపై క్లారిటీ ఇచ్చేందుకు సీఎం రేవంత్ ఢిల్లీలో అగ్రనేతలను కలవనున్నట్లు సమాచారం. సీఎం రేవంత్ రెడ్డి రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో ఈ సారైనా కొత్త పీసీసీ అధ్యక్షుడు, అదేవిధంగా నామినేటెడ్ పోస్టలలో ఎలాంటి విమర్శలకు తావు లేకుండా హై కమాండ్‌తో ఆమోద ముద్ర వేయిస్తారా అన్నదానిపై ఉత్కంఠ నెలకొంది. దీంతోపాటూ మంత్రి వర్గం విస్తరణకు అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్ ఇస్తుందా.. లేక అసెంబ్లీ సమావేశాలు అయిపోయాక ఈ ప్రక్రియ చేపడతారా అన్నదానిపై కూడా కాంగ్రెస్ శ్రేణులు చర్చించుకుంటున్నారు.

# పొత్తులు... కత్తులు...



**హైదరాబాద్ :** భారత రాష్ట్ర సమితి పార్టీ బీజేపీలో విలీనం లేదా పొత్తు కోసం చర్చలు పూర్తయ్యాయని కొద్ది రోజులుగా చర్చ జరుగుతోంది. కేటీఆర్, హరీష్ రావు ప్రత్యేకంగా వారం రోజుల పాటు ఢిల్లీలో మకాం వేసి వచ్చిన తర్వాత ఈ ప్రచారం ఊపందుకుంది. అయినా బీఆర్ఎస్ వైపు నుంచి ఖండన ప్రకటనలు రావడం లేదు. ఢిల్లీలో చర్చలు జరిపారని భావిస్తున్న హరీష్ రావు, కేటీఆర్ సైలెంట్ గా ఉండటంతో ఆ చర్చలు నిజమని అందరూ నమ్ముతున్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర బీజేపీ నేతల్లో ఏకాభిప్రాయం కోసం హైకమాండ్ సంప్రదింపులు జరుపుతున్నట్లుగా చెబుతున్నారు. బీఆర్ఎస్ పార్టీతో పొత్తా లేకపోతే విలీనమా అన్న అంశాలపై అభిప్రాయసేకరణ జరుపుతున్నారు. ముగ్గురు ఎంపీలు బీఆర్ఎస్‌తో అసలు ఎలాంటి సంబంధాలు పెట్టుకోవద్దని గట్టిగా పట్టుబడుతున్నారని అంటున్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీతో విలీనం చేసుకున్నా.. పొత్తులు పెట్టుకున్నా అది బీజేపీకి నష్టం చేస్తుందని వారు వాదిస్తున్నారు. బీఆర్ఎస్ బలహీనపడుతోందని ఆ పార్టీ ఓటు బ్యాంక్ క్రమంగా బీజేపీకి దగ్గరవుతోందని చెబుతున్నారు. ఇలాంటి సమయంలో వారితో పొత్తులు లేదా విలీనం అనే రాజకీయ పరిణామాలు సంభవిస్తే.. అది బీజేపీకి మైనస్ అవుతుందని వారు గట్టిగా చెబుతున్నారు. మరో ఇద్దరు ఎంపీలతో పాటు కొంత మంది సీనియర్ నేతలు బీఆర్ఎస్ పార్టీని విలీనం చేసుకోవడం మంచిదనేని హైకమాండ్ కు చెబుతున్నారు. ఉద్యమ పార్టీగా ఆ పార్టీకి గ్రౌండ్ లెవల్‌లో క్యాడర్ ఉందని ఆ పార్టీ క్యాడర్ వల్ల బీజేపీ ఆటోమేటిక్ గా బలపడుతుందని చెబుతున్నారు. మిగిలిన ముగ్గురు ఎంపీలు హైకమాండ్ పార్టీకి ఏది మంచిదో అదే నిర్ణయం తీసుకోవాలని సూచిస్తున్నట్లుగా తెలుస్తోంది. పార్టీ నేతలంతా ఏకాభిప్రాయానికి రాలేకపోతూండటంతో ఈ అంశంపై పార్టీ హైకమాండ్ ఇంకా సంప్రదింపులు జరుపాలని అనుకుంటోంది. ఈ కారణంగానే ప్రకటన ఆలస్యమవుతోందని బీజేపీ వర్గాలు అంటున్నాయి. బీఆర్ఎస్ రాజ్యసభ పక్షం బీజేపీలో విలీనం ఖాయమని ఇప్పటికే చెబుతున్నారు. పరిస్థితుల్ని బట్టి పార్టీ విలీనంపై మాట్లాతారని అనుకున్నారు. బీజేపీ పార్టీలో వచ్చే వ్యతిరేకతను బట్టే కాస్త తగ్గుతున్నారని అంటున్నారు. రెండు పార్టీలు విలీనం అయితే ..త తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సంగతి చూడవచ్చన్న ఆలోచనతో పార్టీ మారాలనుకుంటున్న కొంత మంది నేతల్ని బీఆర్ఎస్ నేతలు ఆపుతున్నట్లుగా తెలుస్తోంది. మొత్తంగా బీఆర్ఎస్ రాజకీయం.. బీజేపీలోని పరిణామాలపై ఆధారపడి ఉంది.

## పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకన్నా.. మూసీ ప్రాజెక్టుపైనే ఎందుకింత మక్కువ..? సీఎం రేవంత్‌ను ప్రశ్నించిన కేటీఆర్



పుట్టిన గడ్డపై మమకారం లేని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు కన్నా.. మూసీ ప్రాజెక్టుపైనే ఎందుకింత మక్కువ అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ప్రశ్నించారు. మూసీని అందంగా ముస్తాబు చేసేందుకు.. మొన్న రూ.50వేలకోట్లు ఖర్చు అవుతుందన్నారని.. నిన్న.. రూ.70వేలకోట్లు వెచ్చిస్తామన్నారని.. నేడు.. రూ.1.50లక్షలకోట్లు వెచ్చిస్తామంటున్నారన్నారు. తెలంగాణ రైతుల తలరాతను మార్చిన కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.80వేల కోట్లయితేనే గల్లీ నుంచి ఢిల్లీదాకా గగ్గోలుపెట్టింది కాంగ్రెస్ మరి.. సుందరీకరణకే రూ.1.50లక్షల కోట్లు ఖర్చు చేస్తుందా? అంటూ విమర్శించారు. ఇంతకీ మూసీ ప్రాజెక్టుతో.. మురిసే రైతులెందురు.. నిల్వ ఉంచే టీఎంసీలెన్ని.. సాగులోకి వచ్చే ఎకరాలెన్ని.. పెరిగే పంటల దిగుబడి ఎంత.. తీర్చే పారిశ్రామిక అవసరాలెంత.. కొత్తగా నిర్మించే భారీ రిజర్వాయర్లెన్ని.. అంటూ నిలదీశారు. చివరిదశలో ఉన్న ప్రాజెక్టును పక్కనపెట్టి.. కోల్డ్ స్టోరేజీలోకి నెట్టి మూసీ చుట్టే ఎందుకింత మంత్రాంగం అంటూ ధ్వజమెత్తారు. లండన్‌లోని థేమ్స్ లాగా మారుస్తామనే వ్యూహం వెనక థీమ్ ఏంటి ? గేమ్ ప్లాన్ ఏంటీ? ముఖ్యమంత్రి గారూ అంటూ ప్రశ్నించారు. మూడింతలు పెంచిన మూసీ అంచనా వ్యయం కాంగ్రెస్ ధనదాహానికి సజీవ సాక్ష్యమని.. మూసీ ప్రాజెక్టును చేపట్టాల్సిందేనని.. సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాల్సిందేనన్న కేటీఆర్.. మాటల దశలోనే ఉన్న ప్రాజెక్టులో మూటలు పంచుకునే పని షురూ చేస్తే సహించమని స్పష్టం చేశారు. తట్టెడు మన్ను తీయకముందే.. కోట్లు తన్నుకుపోయే కుట్రకు తెరతీస్తే భరించమని.. 'మూసీ రివర్ ఫ్రంట్' పేరుతో బ్యాక్ డోర్‌లో జరుగుతున్న బాగోతాన్ని తెలంగాణ సమాజం అనుక్షణం గమనిస్తోందని.. కుంభకోణాల కాంగ్రెస్‌కు కర్రుగాల్చి వాతపెడుతుందంటూ 'ఎక్స్'లో ట్వీట్ చేశారు.

## ఎట్టి పరిస్థితుల్లో రూ.2 లక్షల రుణమాఫీ

-మొదటిపేజీ తరువాయి



తెలిపారు. ఏటా జూన్‌లో నోటిఫికేషన్లు ఇచ్చి, డిసెంబర్ వరకు నియమాకాలను పూర్తి చేస్తామన్నారు. సివిల్స్ కోసం ప్రిపేర్ అయ్యే నిరుద్యోగులకు రూ.1 లక్ష ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించారు. సబ్బండ వర్గాలకు సంక్షేమం కోసం తమ ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి కోమటిరెడ్డి ఉద్ఘాటించారు.

**త్వరలో ప్రారంభం..**

హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి ఆరు లైన్లుగా విస్తరణ జరగబోతుందని మంత్రి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. ఆ పనులు సెప్టెంబర్ నెలలో ప్రారంభిస్తామని ఆయన వివరించారు. ఇదే విషయంపై పలు దఫాలుగా కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసామని గుర్తుచేశారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం చేస్తోన్న మంచి పనులను చూసి బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు చేరుతున్నారని పేర్కొన్నారు. ఏ ఒక్క నేతను పార్టీలోకి రావాలని కోరలేదని, వారే స్వయంగా తమ పార్టీలోకి వస్తున్నారని వెల్లడించారు. రాబోయే రోజుల్లో చేరికల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.

## మేడిగడ్డకు పోటెత్తిన వరద.. ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో 4,87,010 క్యూసెక్కులు



**జయశంకర్ భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహదేవపూర్ మండల పరిధిలోని అంబట్‌పల్లి గ్రామంలో ఉన్న మేడిగడ్డ బరాజ్‌కు వరద ప్రవాహం పోటెత్తుతోంది. ఎగువన ఉన్న మహారాష్ట్రలోని ప్రాణహిత, తెలంగాణలోని గోదావరి నదులు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ఆదివారం బరాజ్ ఇన్‌ఫ్లో 4,87,010 క్యూసెక్కులకు పెరిగింది. మొత్తం 85 గేట్లు ఎత్తి దిగువకు విడుదల చేస్తున్నారు. అదేవిధంగా అన్నారం బరాజ్‌కు 16,870 క్యూసెక్కుల నీరు వస్తుండగా, మొత్తం 66 గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. అలాగే ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని తుపాకులగూడెం సమ్మక్క బరాజ్ వద్ద ఎగువనుంచి 8 లక్షల 8 వేల 340 క్యూసెక్కుల వరద నీరు వస్తున్నట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. దీంతో బరాజ్ వద్ద గోదావరి నీటిమట్టం 82 మీటర్ల ఎత్తుకు చేరుకుంది. మొత్తం 59 గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు.

## పెదవాగును పరిశీలించిన మంత్రి తుమ్మల.. అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం



హైదరాబాద్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలోని పెదవాగు కొట్టుకుపోవడంపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పెదవాగు ప్రాజెక్ట్‌ను ఆయన పరిశీలించారు. నీట మునిగిన ఇండ్లను పరిశీలించి బాధితులకు తక్షణం సాయం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధితులను ఆదుకంటామని హామీనిచ్చారు. కాగా,పెదవాగు కొట్టుకుపోవడంపై జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. వర్షా కాలానికి ముందు పెదవాగు ప్రాజెక్టు స్థితిగతులు ఏంటి అనే వివరాలను తనిఖీలు చేశారా? పెదవాగుకు సంబంధించిన సమగ్ర వివరాలు, ప్రాజెక్టు పూర్తిగా కొట్టుకోవడానికి గల కారణాలపై నివేదిక ఇవ్వాలని ఆదేశం చింది. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన నలుగురికి మెమోలు జారీ చేసింది. పెదవాగు ప్రాజెక్టు పరిధిలో 30 మంది పనిచేయాల్సి ఉండగా.. కేవలం 10 మంది మాత్రమే పనిచేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ప్రాజెక్టు విషయంలో నిర్లక్ష్యం వహించిన ఈఈ సురేశ్‌కుమార్, డీఈఈ కృష్ణ, ఏఈఈ కృష్ణతో పాటు మరో అధికారిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ సెక్రటరీకి భద్రాద్రి జిల్లా చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి లేఖ రాసిన విషయం తెలిసిందే.

# పీర్జాదిగూడ లోతట్టు ప్రాంతాలలో పర్యటించిన తుంగతుర్తి రవి





**విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని అధికారులకు విజ్ఞప్తి**

**వర్షాలు తగ్గేవరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన**

**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి జులై 22** గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీలలో లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. వర్షాల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ రెండు మూడు రోజులుగా వర్షం కురవడంతో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పలు కాలనీలు నీట మునగడం కొన్ని కాలనీలలో తీవ్ర విద్యుత్ సమస్యలు డ్రైనేజీలు పొంగడం గమనించామని ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించవలసిందిగా సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశామని వర్షాలు తగ్గేవరకు ప్రజలు కూడా అవసరమైతే నే బయటకు రావాలని చిన్నపిల్లలు వృద్ధులను బయటికి పంపకూడదని ముఖ్యంగా ప్రజలు ట్రాన్స్ఫార్మర్ లు మ్యాన్ హెూల్స్ ఉన్న దగ్గర జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇంటి పరిసరాలలో నీరు నిలవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని దీని ద్వారా దోమలను అరికట్టి డెంగ్యూ మలేరియా రాకుండా చేయవచ్చని తుంగతుర్తి రవి అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని విభాగాల అధికారులు ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండాలని ఈ సందర్భంగా తుంగతుర్తి రవి కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యాసారం నగేష్,పలు కాలనీల అధ్యక్ష కార్యదర్శులు డివిజన్ల నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## బ్లాక్ మెయిల్‌కు పాల్పడిన ఐదుగురు నకిలీ విలేకరుల అరెస్టు..



**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో హైదరాబాదు జులై 21** విలేకరుల అవతారమెత్తి బంధువులనే బ్లాక్ మెయిల్ చేయబోయి కొత్తగూడెం వన్ టౌన్ పోలీసులకు చిక్కారు. ఈ ఘటనలో ఐదుగురిని పోలీసులు అరెస్టు చేశారు. సీఐ కరుణాకర్ కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఈనెల 15న కొత్తగూడెం సన్యాసి బస్తీకి చెందిన దాసరి సాంబశివరావుకు దూరపు బంధువు దాసరి పూర్ణ అనే మహిళను ఆమె భర్త కొట్టి చంపాడు. అక్రమ సంబంధమే ఈ హత్యకు కారణమని, ఈ విషయాన్ని పేపర్ లో వార్త రాయకూడదు అనుకుంటే మాకు డబ్బులు ఇవ్వాలంటూ మృతురాలి కుటుంబ సభ్యులను బ్లాక్ మెయిల్ చేసిన ఘటనలో విలేకరుల మంటూ చెప్పుకుంటూ తిరుగుతున్న ఐదుగురిని ఆదివారం అరెస్టు చేసినట్లు వెల్లడించారు. అక్రమ సంబంధమే ఈ హత్యకు కారణం అంటూ మృతిరాలి కొడుకు దాసరి కార్తీక్‌ను బెదిరించి ఎలాగైనా డబ్బులు తీసుకోవాలని చూశారని తెలిపారు. మృతురాలి కొడుకు కార్తీక్ కు శ్రీనివాస్ ఫోన్ చేసి రిపోర్టర్ నని చెప్పి మీ తల్లి అక్రమ సంబంధం పెట్టుకున్న కారణంగానే మీ తండ్రి చంపాడని పేపర్లో వార్త రాకుండా ఉండాలంటే డబ్బులు ఇవ్వాలంటూ బెదిరించినట్లు తెలిపారు. మళ్లీ కొద్ది సేపటికే ఫోన్ చేసి మా మనుషులు ఇంటికి వచ్చి మిగిలిన విషయాలు మీతో మాట్లాడుతారు అని చెప్పి ఫోన్ లో బ్లాక్ మెయిల్ చేసినట్లు చెప్పారు. అదే రోజు రాత్రి దాసరి కార్తీక్ ఇంటికి శ్రీనివాస్, దాసరి సాంబశివరావు మరో ముగ్గురు వ్యక్తులు రమేష్, రాజేష్, గణేష్ వెళ్లి పత్రికా విలేకరులమని చెప్పి బెదిరించారని కార్తీక్ వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు స్పష్టం చేశారు. విచారణ చేపట్టగా ఈ ఐదుగురు విలేకరుల ముసుగులో బెదిరింపులకు పాల్పడినట్లు తేలడంతో ఐదుగురిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ కొత్తగూడెం పట్టణంలో కొంతమంది వ్యక్తులు విలేకరుల మని చెబుతూ ఒక ముఠాగా ఏర్పడి సామాన్య ప్రజలను డబ్బుల కోసం వేధిస్తున్నారని తమ దృష్టికి వస్తుందని, దీనివలన నిజాయితీగా పనిచేసే వారికి చెడ్డపేరు వస్తుందని అన్నారు. ఎవరైనా విలేకరుల మని చెప్పి ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రైతు బీమా కు దరఖాస్తు చేసుకోవాలి



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి జులై 21** రైతు బీమా కు దరఖాస్తు చేసుకోవాలని అడ్డ గూడూరు మండల వ్యవసాయ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 59 సంవత్సరాలు ఉన్న రైతులు జూన్ 28 2024 లోపు కొత్తగా పాసు బుక్కు లు వచ్చిన వారంత ఆగష్టు 05 2024 లోపు రైతు బీమా కు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు రైతు బీమా కు దరఖాస్తు చేసుకోవడానికి కావలసిన పత్రాలు పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్ రైతు భీమ దరఖాస్తు పత్రం ఆధార్ కార్డు జిరాక్స్ నామిని ఆధార్ కార్డు జిరాక్సులు జత చేసి వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఇవ్వాలని వ్యవసాయ అధికారులు తెలిపారు

## గురుస్వామి సత్యనారాయణ జ్ఞాపకార్థంగా అన్నదానం



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతిది జూలై 21** గురు పౌర్ణమి పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన గురు స్వామి గరికపాటి సత్యనారాయణ ప్రథమ వర్ధంతి సందర్భంగా శిష్య బృందం ఆయన జ్ఞాపకార్థంగా ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అన్నదాన కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రి రైల్వే స్టేషన్ రైల్వే గేటు దగ్గర అన్న ప్రసాద వితరణ చేశారు.
లఈ కార్యక్రమంలో పాశికంటి సోమయ్య గుమ్మడి ఆంజనేయులు పడకంటి సందీప్ బెలిదే కాశీనాథ్ బందెల విష్ణు జూకంటి కృష్ణ వెంకటేష్ సాయి రాజేష్ రవీందర్ చౌహాన్ బ్రహ్మచారి శ్రీశైలం గౌడ్ ఎలగందుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల దృష్ట్యా జిల్లాకు ఆరెంజ్ అలర్ట్, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

**గోదావరి నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, చెరువులు, వాగుల వద్దకు వెళ్ళోద్దు.**

**జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



**షణ్ముఖ వెలుగు జగిత్యాల జిల్లా ప్రతినిధి జులై 21** ప్రస్తుతం కురుస్తున్న వర్షాల దృష్ట్యా వాతావరణ శాఖ జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించినందున జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో ఉన్న పోలీస్ అధికారులను సిబ్బందిని జిల్లా ఎస్పీ అప్రమత్తం చేశారు. వర్ష సూచన ఉన్న దృష్ట్యా వాగులు పొంగిపొర్లి చెరువులు కుంటలు నిండుకుండ లాగా ఉన్నాయనీ కావున ప్రమాదకరంగా ఉన్న చెరువులు కుంటలు వద్దకు పిల్లలు యువత ఎవరూ చెరువుల వైపు వెళ్ళొద్దని అన్నారు. చెరువులు వాగుల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాల్సిందిగా సూచించారు. వర్షానికి ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మట్టి ఇండ్లు కూలిపోయే అవకాశం ఉంటుందని అందులో నివసించే వారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తక్షణ సహాయం కోసం డయల్ 100 సమాచారం ఇవ్వాలని కోరారు. పోలీసు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు కుంటల నీటి ప్రవాహం గురించి అన్ని జాగ్రత్తలు తీసుకుని ప్రత్యక్షంగా వెళ్లి పర్యవేక్షించాలని సూచించారు. వర్షాల దృష్ట కరెంటు స్తంభాల దగ్గర కు ఎవరు వెళ్లకూడదని అన్నారు.

## టీజేయు జిల్లా అధ్యక్షుడు షా నూర్ బాబా ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జూలై 21** టీజేయు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు షా నూర్ బాబా ఆధ్వర్యంలో సుమంత్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఆదివారం జిల్లా కేంద్రం భువనగిరిలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు కంటి అద్దాలు పంపిణీ చేసిన వైద్య బృందానికి షా నూర్ బాబా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా సేవలందిస్తున్న మీడియా జర్నలిస్టులకు వృత్తిపరమైన పనిలో కంటి సమస్య తలెత్తుతున్న సందర్భంగా పని ఒత్తిడిలో వైద్య పరీక్షలు చేయించుకోలేని జర్నలిస్టుల కోసం ఈ శిబిరాన్ని తలపెట్టినట్లు చెప్పారు. జిల్లాలోని వివిధ మండలాల నుండి టీజేయూ జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని తెలిపారు. జర్నలిస్టులకు ఉచిత కంటి వైద్యం అందించిన వైద్య బృందాన్ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీజేయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న జిల్లా మహిళా అధ్యక్షురాలు దేవరకొండ లావణ్య మహిళా కార్యదర్శి కంది చంద్రకళ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ దూడల అంబిక జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రషీద్ గుర్రం మల్లేష్, సూదగాని నవీన్ గౌడ్ జిల్లా కోశాధికారి సిరిల్ జిల్లా సహా కార్యదర్శి నోముల రవీందర్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు దేవి రెడ్డి సత్తిరెడ్డి గట్టి కొప్పుల శ్రీనివాస్ గడ్డం సత్యనారాయణ ఆలేరు మండల అధ్యక్షుడు చింతకింది వెంకటేశ్వర్లు ఆత్మకూరు మండల అధ్యక్షుడు గడ్డం నాగరాజు గుండాల మండల అధ్యక్షుడు సూరారపు నరేష్, మోటకొండూరు మండల అధ్యక్షుడు గట్టి కొప్పుల శ్రీనివాస్ రాజపేట మండల అద్యక్షులు భూపతి శ్రీనివాస్ టీజేయూ జర్నలిస్ట్ సభ్యులు మోహన్ సునీల్, దశరథ, సోమనర్సయ్య, సతీష్, శ్రీకాంత్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పలువురిచే సన్మానం అందుకున్న టీఆర్9 టీవీ సీఈఓ తూర్పు రమేష్ బృందం



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జూలై 21** టీఆర్9 టీవీ సీఈఓ తూర్పు రమేష్ యాంకర్ నీరజ ఆలేరు ప్రతినిధి బైరి విశ్వనాథం లను యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మి ప్రసాద్ రెడ్డి మోత్కూరి ఐలయ్య మాజీ ఎంపీటీసీ మామిడాల అంజయ్య శ్రీ సాయి బాబా మందిరం అధ్యక్షుడు అంకం ఋషిందర్ లు ఘనంగా సన్మానించారు. సమాజానికి మెరుగైన వార్తలను అందిస్తున్నందుకుగాను టీఆర్9 టీవీ బృందాన్ని సత్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ కృష్ణమూర్తి కొండల్ డాక్టర్ రాజమౌళి బాలరాజు బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా హిందూ వాహిని సంఘటన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు గా పుల్ల సౌజన్య గౌడ్ నియామకం



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి జులై 21** జగిత్యాల జిల్లా హిందూ వాహిని సంఘటన్ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలిగా మెట్పల్లి పట్టణానికి చెందిన పుల్లా సౌజన్య గౌడ్ నియమితులయ్యారు. ఈ నియమకాన్ని హిందూ వాహిని సంఘటన మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు మద్దూరు భార్గవి రెడ్డి నిన్న ఉత్తర్వులు జారీ చేశారు. నూతనంగా హిందూ వాహిని సంఘటన్ మహిళా మోర్చా జిల్లా నూతన అధ్యక్షురాలుగా ఎన్నికైన పుల్ల సౌజన్య గౌడ్ మాట్లాడుతూ తనను జిల్లా అధ్యక్షులు నియమించిన రాష్ట్ర అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ తన ఈ నియమకానికి సహకరించిన అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు .

## గ్రేటర్ హైదరాబాద్‌లో 5 రూపాయల కే టిఫిన్..!



**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో హైదరాబాదు జులై 221** గ్రేటర్ హైదరాబాద్ లో ప్రస్తుతం 320 కి పైగా అన్నపూర్ణ కేంద్రాలు కొనసాగుతున్నాయి. రోజూ మధ్యాహ్నం 5 రూపాయల కే భోజనం అందిస్తున్నారు. కాగా ప్రభుత్వ ఆదేశాల మేరకు త్వరలోనే ఉదయం టిఫిన్ 5 రూపాయల కే అందుబాటులోకి తీసుకువచ్చేందుకు జీహెచ్ఎంసీ అధికారులు కసరత్తు చేస్తున్నారు. దీనికి తోడుగా మరో 50 కేంద్రాలను జీహెచ్ఎంసీ పరిధిలో అందుబాటులోకి తేవాలని అధికారులు నిర్ణయించారు.

## జమ్మికుంటలో సత్యసాయి దేవాలయంలో అభిషేకాలు



**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి జులై 21** గురు పౌర్ణమి సందర్భంగా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో శ్రీ లక్ష్మీ గణపతి షిరిడి సాయిబాబా దేవాలయం సాయి మందిరంలో గురు పౌర్ణమి వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు సాయి మందిరంలో గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. స్వామివారి ఉత్సవ మూర్తులకు పాదుకులకు అభిషేకం నిర్వహించారు స్థానిక దేవాలయాల వద్ద నారాయణులకు (యాచకులు) అల్పాహార వితరణ చేశారు ప్రత్యేక భజనలు నిర్వహించి స్వామి వారిని కొలిచారు. స్థానిక శ్రీ లక్ష్మీ గణపతి శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో స్వామి వారికి అభిషేకం హెూమం నిర్వహించారు భక్తులకు అన్నదానం చేశారు. భగవాన్ శ్రీ సత్య సాయి సేవ సమితి దేవాలయ సమన్వయకర్త గన్ను సతీష్ చందా విశ్వనాథం పారిజాతం డాక్టర్ సత్యం శరత్ సత్యనారాయణ శివకుమార్ రమాదేవి ఓంకారం తదితరులు పాల్గొన్నారు.

## మేయర్ డిప్యూటీ మేయర్‌లను సన్మానించిన డబుల్ బెడ్ రూం లబ్ధిదారులు



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి జులై 22** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ లను 13వ డివిజన్ కార్పొరేటర్ దానగళ్ళ అనిత యాదగిరి ల ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ మేరకు డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు మేయర్ డిప్యూటీ మేయర్ లకు తమ సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు . ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గోపు రాము డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు మహిళలు పురుషులు యువత తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com